Regd No. M. 3813

గోలకొండ కవులసంచిక
చందాదారులకు ౧ రూపాయి మే నెజరు.
గోలకొండ పత్రిక త్రూప్ బజారు, హైదరాబాదు-దక్కను.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

హైదరాబాద వివరములకు నిజాంరాష్ట్రపరిపాలనము వెల ౬ అణాలు గోలకొండ బుక్ డిపో త్రూప్ బజారు, హైదరాబాదు.

సంపుటము ౧౦ | హైదరాబాదు-దక్కన్ | శా.శ.౧౮౬౦ బహుధాన్య నామసంవత్సర చైత్ర బ॥ ౧౦ (౨౧ ఖుర్దాద్ ౧౩౪౭ ఫ.) సోమవారము | సంచిక ౫౫

బెంగాలు టెనెన్సీ బిల్లుయెడ జమీందారుల

అంగీకరింపవలదని గవర్నరుగారికి విజ్ఞప్తి

కలకత్తా ఏప్రిలు ౨౦

ఈమధ్య బెంగాలు శాసనసభలో ఆమోదించబడిన ౧౯౩౭ సం. రపు బెంగాలు టెనెన్సీ చట్టము (సవరణ) నకు అనుమతి నివ్వవలదని కోరుచు బెంగాలు భూస్వాములు ౧౦,౦౦౦ మంది బర్ద్వాన్ మహారాజాధిరాజగారి నాయకత్వమున బెంగాలు గవర్నరు గారికి ఒకవిజ్ఞప్తి ని పంపిరి.

బిల్లు జమీందారుల అధికారములను తొలగించుటానికే యున్నదనియు, పర్మనెంటు, సెటిల్మెంటు వలన కలుగు అనుకూలములన్నిటికి దీనివలన భంగము వాటిల్లుచున్నదనియు హైకోర్టు కమ్యూనిటీకికూడ దీనివలన చాల నష్టములున్నవనియు విజ్ఞప్తియందు తెలియజేసిరి. ఈకారణములవలన గవర్నరుగారు బిల్లునకు అనుమతినివ్వరాదని కోరిరి.

అఫ్రిడీజాతులు సైనికోద్యోగముల గోరుట

సరిహద్దులలో సంచారమందున్న వైస్రాయికి విన్నపము

పెషావరు ఏప్రిలు ౨౦

వైస్రాయిగారు సరిహద్దురాష్ట్ర గవర్నరుతోకూడ యీఉదయము లండికోట దయచేసిరి. అఫ్రిడీ జిర్గాలోని ఒకరు వైస్రాయిగారికి పాటేలను, బల్లెములను బహూకరించిరి. ప్రభుత్వముతో సామరస్యభావము కలిగియుండగలమని వైస్రాయిగారికి తెలిపిరి. తమజాతివారికి సేనలో మరల స్థానము నీయవలయునని కోరిరి మహాసంగ్రామమప్పుడు కొండజాతివారు చేసిన పనులుకూడ వివరముగ చెప్పిరి.

వైస్రాయిగారు బదులుచెప్పుచు తమను తగువిధమున సత్కరించినందులకు కొండజాతివారిని అభినందించిరి. వారికోరికలను స్వయముగా విని, వారిని ఆదరించుటకే వచ్చియున్నామనిరి. కొండజాతివారు శాంతిముగ నుండుటకు బ్రిటిషుప్రభుత్వమునట్ల బహుకాలస్నేహభావము మరల కలిగియున్నందులకు తమసంతోషమును తెలియజరచిరి. సేనలో కొండజాతివారిని చేర్చుకొనుటగూర్చి వెంటనే బదులుచెప్పజాలనని చెప్పి శీఘ్రములో అవిషయమై జాగ్రత్తగా ఆలోచనచేసెదనని చెప్పిరి.

అఫ్రిడీజాతి శ్రేయస్సును అభివృద్ధిపరచెదనని చెప్పిరి.

ఇద్దరు యూరయుపీల ఐ.సి.యస్. రాజీనామాలు

కలకత్తా: ఏప్రిల్ ౨౦

ఇండియన్ సివిల్సర్వీసునందు పనిచేయుచున్న యిద్దరు యూరోపియను సభ్యులు సి.జి. హూపర్ (లెజిస్లేటివు శాఖలో కార్యదర్శిగ నుండిరి), యం.కె. కౌరిటు, రాజకీయ శాఖలో అండర్ సెక్రటరీగానుండిరి) గారలు తమఉద్యోగములకు రాజీనామాలనిచ్చియున్నారను వయమునమై వెల్లిని రూఢిగ తెలియుచున్నది.

హూపర్ గారి రాజీనామా స్వీకరించిరి. కాని, కౌరిటు గారి రాజీనామానుగురించి ప్రశ్నించుచున్నారు.

బొంబాయి నగరములో మరల అలజడి

బొంబాయి: ఏప్రిలు

బొంబాయిలో నేటి సాయంకాలము, యిటీవల కలహములు జరిగినప్రాంతములలో కొందరు దుండగీండ్లు కలహములు మరల బయలుదేరినవని కేకలువేయుచు వీధులలో పరుగెత్తిరి. అంతట దుకాణదారులు భయకంపితులై దుకాణములను మూసివేసిరి. వెంటనే పోలీసులు అచటికివచ్చి కలహములు జరగకుండ కావలి కాసిరి.

౧౨౫౭ అరెస్టులు

అపుడు దుర్వాదములు పుట్టించి ప్రజలను భయపెట్టిరన్న నేరముపై పెందుండిని పోలీసులు అరెస్టుచేసిరి. ప్రస్తుతము ఆప్రదేశము లిపుడు శాంతిముగనే యున్నవి.

కలహములు ప్రారంభించినప్పటినుండి యిప్పటికి ౧౨౫౭ మంది అరెస్టుచేయబడిరి. [illegible] మంది మరణించిరి. ౯౦౦మంది గాయపడిరి.

నేటి సాయంకాలము వీధులలో అల్లరి బట్టలు మరల కలహములు బయలుదేరినవని కేకలువేయుచు లేనిపోని వదంతులు పుట్టించుటవలన ఆచ్చటచ్చట నిజముగా కలహములు బయలుదేరినవి. అందు ౬ గురు రాళ్లు తగులుటవలనను కత్తిపోట్లవలనను గాయపడిరి. ఇప్పటికి గాయపడినవారిసంఖ్య ౯౫౦ మరణములు ౯ పోలీసు ఏర్పాటు ఎక్కువచేసిరి.

నేటిరాత్రి కర్ఫ్యూ ఉత్తరువులు అమలు జరిపినపిదప కలహములు శాంతించినవి. నేడు ౨౧౦మందిని అరెస్టుచేసిరి.

డెక్కా జెయిలులో రాజకీయ ఖైదీల నిరశనవ్రతము

డక్కా: ఏప్రెల్ ౨౧

డక్కాజెయిలులో నేటికి ౨౫ దినముల నుండి భూతినాథ్ ముఖర్జీ, సురేంద్రనాథ్ బాగ్ అనుయియులు రాజకీయ బందీలు నిరశనవ్రతము సాగించుచున్నారు.

మనోరంజన్ బెనర్జీగారు నేటిదినము జిల్లా న్యాయాధికారిని కలిసికొని, వారిని రాజకీయబందీలనుండి వేరుచేసి మరియొక జెయిలులోనికి మార్చగోరిరి.

వ్యవసాయాదాయపు పన్నుశాసనము

ముసల్మాను ధర్మసంస్థలకు మినహాయింపునుగూర్చి చర్చ

పాట్నా: ఏప్రెలు ౨౧

బీహారు అసెంబ్లీలో వ్యవసాయపు రాబడి పన్నుగురించి చర్చ తిరిగిసాగినది. వ్యవసాయపు రాబడి లెక్కించుట, నిశ్చయించుట గురించిన క్లాజు ఒకటిమాత్రము ఆమోదించబడినది. ముసల్మాను సభ్యులు ప్రతిపాదించినప్పుడు ప్రభుత్వసభ్యుడు, యీబిల్లు ధర్మమత సంస్థలకు వర్తింపకుండ మినహాయించవలయునని ప్రతిపాదించిరి. యూనసుగారు ముస్లిం ధర్మసంస్థలకన్నింటికి యీబిల్లు వర్తింపచేయరాదని మరియొక సవరణతెచ్చిరి.

ముసల్మాను ధర్మాదాయములకు పన్నులు వేయుటగురించి పెద్దచర్చ జరిగినది.

ముసల్మాను వాక్ఫులపైన పన్నులు విధించదలంచినపుడు ముసల్మానులందరును అభ్యంతరము తెలిపిరి. అపుడు ప్రధానమంత్రి ప్రజలను సంబంధించిన సంస్థలకిది మినహాయింపుగా ని భావింపవలెనని తెలిపియుండిరి.

యూనసుగారు ఇస్లాము ధర్మము ప్రకారము భాస్తి సంస్థలు, [illegible] సంస్థలు అనుభోగము కల్పింపరాదని చెప్పిరి. ప్రభుత్వము ముసల్మానుల [illegible]. అసెంబ్లీ నేటికి వాయిదాపడినది ఏప్రెల్ ౨౫వ తేదీని మరలకూడును.

హిట్లరు కత్తిని నమ్మియున్నాడు, నేనాత్మశక్తిచే సాధించుచున్నాను

విద్యామందిర ప్రారంభోత్సవమందు గాంధిమహాత్ముని ప్రబోధము

స్వరాజ్య సందేశమును గ్రామములకు వ్యాపింపజేయుట

విద్యార్థులకు విద్యామంత్రిగారి ఉపన్యాసము

వార్ధా: ఏప్రిలు ౨౧

మధ్యరాష్ట్ర ప్రభుత్వము నిర్మించదలచిన విద్యామందిరమునకు గాంధిమహాత్ముడు నేడు ప్రారంభోత్సవము జరుపుచు శంకుస్థాపన చేసిరి. ఈభవనము యిటుకలతోను మట్టితోను కట్టుదురు. నేటు జమ్నలాల్ బజాజ్, శంకర్ లాల్ బాంకర్, కుమారప్ప, కలేల్కర్ మున్నగువారపుడు వచ్చియుండిరి.

విద్యాశాఖమంత్రి పండిత రవిశంకర శుక్లాగారుపన్యసించుచు స్వరాజ్య సందేశమును గ్రామములోనికి చేర్చుటకు విద్యార్థులేదూతలనిరి. దేశములో జాతీయ వాతావరణము నేర్పరచు బాధ్యత వారియందేకలదనిరి. విద్యార్థులు చాలని ఆలవెన్సుపుచ్చుకొనుచున్నను, వారు నిజముగా దేశములోని అజ్ఞానాంధకారము బాపుటకే సహాయపడుచున్నారని తెలిసికొనవలెననిరి.

రుదసవారు విద్యార్థులు గ్రామపరిస్థితులకలవాటుపడి గ్రామస్థులతో కలిసిమెలిసి సంచరించి గ్రామజీవనము ననుసరింపవలెననిరి.'' ఇపుడు విద్యార్థులు మిక్కిలి కష్టతరమగు కార్యనిర్వహణకు ప్రమాణము చేయుచున్నారు. దీనికి మనోబలము కావలెను, ఇట్టి మనోధైర్యము లేనివారిపుడైనను విరమించుకొనవచ్చుననిరి తదనంతరము శుక్లాగారు ప్రమాణపత్రమును చదువగా వారి వెనుకనే విద్యార్థులు ప్రమాణమును స్వీకరించుచు పఠించిరి.

మహాత్ముని ప్రారంభోపన్యాసము

విద్యామందిరము ట్రెయినింగుస్కూలు ఆవరణలో గాంధిమహాత్ముడు విద్యామందిర ప్రారంభోత్సవ సందర్భమున యీక్రింది విధముగా నుపన్యసించిరి

"విద్యామందిర విద్యార్థులారా! మీరు మిక్కిలి పవిత్రమైన ప్రమాణమును స్వీకరించిరి. దీనిని నిర్వహించుట మిక్కిలికష్టము. నెలకు రు ౧౫ చొప్పున వేతనము పొందుచు ౨౫ సంవత్సరములు సేవచేయుటకు మీరు పూనుకొనిరి. ఈపనికై ఆయిదువేల దరఖాస్తులు చేరియుండుటనుబట్టి దేశములో నిరుద్యోగమెంత ప్రబలముగనున్నదో, పెద్ద తలంపులుగల విద్యాధికులు పప్పు అన్నముసైనను గడించుకొనలేక తిండికై యేదోపని లభించునని యెట్లు పెనగులాడుచున్నారో తెలియుచున్నది. త్యాగమన్న మీరు యీ మీరు ప్రమాణబద్ధులై నిలిచినచో ప్రపంచమునకు గొప్ప ఆదర్శము కనపరచినవారగుదురు. మీరు విఫలులైనచో నేనును, శుక్లాగారును నిందలపాలగుదుము. కావున సామర్థ్యము లేనివారిపుడే విరమించుకొనవచ్చును.

నేను పరిపరివిధముల ఆలోచించిన పిదప నీవిద్యావిధానమును తెలియజేసితిని. ఆవిధానము ప్రకారము యుండినచో ఉపాధ్యాయులనే నిందింతురు. చేతిపనుల మూలముగానే విద్యనేర్పుచు క్షేత్రగణితము చరిత్ర, భూగోళశాస్త్రము, గణితశాస్త్రము మున్నగునవి నేర్పవలెను.

హిట్లరు మహాత్మా గాంధీగారు విద్యార్థుల చేతిపనుల మూలముగానే విద్యాసంస్థ స్వశక్తినే పనిచేయవలసినదిగా చేయవలెననిరి. "ఇప్పుడు మహాశక్తినే హిట్లరు కత్తితో సాధించుచున్నాడు. నేను ఆత్మతో సాధించుచున్నాను. విద్యార్థులు విదేశాధిపత్యముల వదలివేసి గ్రామ

చైనాలో విదేశీయ వ్యాపార స్వాతంత్ర్యమునకు జపాను ఆటంకమా?

వాషింగ్టన్ ఏప్రిలు ౨౦

చైనాలో విదేశీయులు యథేచ్ఛగా వ్యాపారము చేసికొనుటకు జపాను ఇకమీదట సాగనివ్వదని వదంతులు బయలుదేరినవి. దీనినిగురించి స్టేటుశాఖవారు జాగ్రత్తగా ఆలోచించుచున్నారని సహాయకార్యదర్శియయిన వెల్లెస్ గారు తెలిపిరి.

శాసనసభా సంస్కరణ ఉపసంఘము

నివేదిక సమర్పణ గడువు హెచ్చించబడుట

హైదరాబాదు (దక్కన్): ౧౭ ఏప్రిలు.

ప్రభుత్వశాఖవారిట్లు తెల్పుచున్నారు:— శాసనసభా సంస్కరణమునుగూర్చి నియోగించబడిన ప్రత్యేకోపసంఘము యొక్క ప్రార్థనపై మహమ్మద నిజాం ప్రభుత్వమువారు ఆఉపసంఘమువారు తమనివేదికను సమర్పించుటను పెట్టబడిన గడువును పెంచుటకు దయతో అంగీకరించినారు. ప్రజల అభిప్రాయములను రప్పించుటయు, వాటిని పరిశీలించుటయు, ఇంతేగాక ప్రజల అభిప్రాయములు ఉపసంఘమునకు చేరుటకై నియమించిన గడువులో ఒకనెల హెచ్చించుటయు—వీటిచే ఉపసంఘము యొక్కపని హెచ్చుటచే, ఉపసంఘమువారిట్లు కోరినారు. ఇపుడు మహోన్నతవహించిన ప్రభువుగారు గడువును ౧ జూలై ౧౯౩౮ వరకు పెంచినారు.

లింగ్యినగరము మరల జపానువశమగుట

షాంఘై ఏప్రిలు ౧౯

లింగ్యినగరమును పూర్తిగ వశపరచుకొంటిమని జపానువారు ప్రకటించిరి.

హాంకాంగ్: ఏప్రిలు ౨౦

జపానువారు లింగ్యినగరమును ప్రవేశించిరని చైనావారు ఒప్పుకొనిరి. కాని నగరమునుండి జపానువారిని తరిమివేయుటకై చైనావారు నగరవీధులలో తీవ్రముగ పోరుచున్నారని చైనా అధికారులు తెలిపిరి.

ములతో నేకమై వారికేసేవచేయుటకే అలవాటుపడవలెననిరి.

తుదకు గాంధిగారు, విద్యార్థులు తమ పవిత్ర ప్రమాణమును జయప్రదముగా పాటించి గొప్ప పరమావధిని పొందుటకు తగినఆత్మశక్తిని, బలమును పరమేశ్వరుడు చేకూర్చవలెనని ప్రార్థించిరి.

టర్కీలో పెద్ద భూకంపము

౧౫ గ్రామములు ధ్వంసమగుట

ఇస్తాంబుల్ ఏప్రిల్ ౧౯

టర్కీలోని అనటోలియా రాష్ట్రములో ఒకగంటసేపు చాల తీవ్రమగు భూకంపము కలిగినది. అపారమగు ధననష్టము కలిగినది

౮౦౦ మంది చనిపోయిరని తెలెను. ౧౯ గ్రామములు పూర్తిగ ధ్వంసమయినవని అని అంకారానగరమునకువచ్చిన వార్తలు తెలుపుచున్నవి. ౫౦౦౦ మందికి తలదాచుకొనుటకు చోటులేదు.

ఫ్రాన్సు ఇటలీసంభాషణలు

పారిసు ఏప్రిలు ౧౯

ఇటలీ ఫ్రాన్సు సంభాషణలు ఆదిత్యవారమునాడు రోములో ప్రారంభమగునని తెలిసినది. ఈలోగా బ్లాండెల్ (ఇటలీలోని ఫ్రెంచిఅధికారి) గారికి ఫ్రెంచి మంత్రివర్గమువారు తగిన ఉత్తరువులను సలహాలనుపంపెదరు.

పోలీసు అధికారి సాహాయ్యముతో ఉత్సవము శాంతముగ జరుగుట

(మా విలేఖరి)

వనపర్తి రోడ్డు: ౧౯ ఏప్రిల్,

ఇక్కడ శ్రీ త్యాగరాజభక్త భజన సభవారి శ్రీరామనవమి ఉత్సవములు చాల శాంతముగ జరిగినవి. పౌర్ణమినాటిరాత్రి ౯ గం॥ మొదలుకొని సేవ జరిగెను. పోలీసు మెహదీమియాగారు గట్టి పోలీసుఏర్పాటులను గావించిరి.

వనపర్తిరోడ్డు రైల్వేస్టేషనునుంచి మారిపోవుటకుఒకరహదారి గలదు. దానిపై మహమ్మదీయుల జామామసీదు గలదు. దానిప్రక్కన ఏసేవయును పోకూడదని మహమ్మదీయుల పట్టుదలగలదు.

ఎవరీదుండగీండ్లు

జనగామ: ఏప్రిలు ౨౨

ఇక్కడ పి. వి. నారాయణరావు మంత్రి ఆర్యసమాజముగారి యింటిలో తెల్లవారిలేచి చూచుసరికి ఇంటి మల్లెపాలయందు అశుద్ధము వెదజల్లబడియుండెను. ఆఇంటి ద్వారము సీసలచే యుండెను కాని ఎవరో దుండగీండ్లు కుండలో అశుద్ధముకల్పి సీసలను కొట్టియుందురు. కుండముక్కలుకూడ ముండెను. ఎవరు చేసినది తెల్యవచ్చుటలేదు.

బొంబాయిలో హిందూ ముసల్మాన్ కొట్లాటలు

ఏప్రిల్, 22

హిందూముసల్మానుల కొట్లాటల నంతరము శాంతి నెలకొల్పుటకు ౨౦౦౦ మంది దుండగీండ్లను నిర్బంధమందుంచిరి. పోలీసు కమీషనరుగారు, చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు గారు, కొట్లాటలు జరిగిన స్థలములో నిరంతరము తనిఖీచేయుచుండిరి.

ఫలితముగా పట్టణములో శాంతి చేకూరినది

దేశోద్ధారకుని స్మారక సభ

విశ్వదాత, దేశోద్ధారక కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావుగారి స్మారకసభ శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో గత శుక్రవారము రోజున జరుపుటకు పోలీసువారు అనుమతినిచ్చుటకు నిరాకరించిరి. సభకు వచ్చినవారికి ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులగు శ్రీ మందుముల రామచంద్రరావుగారు, కొత్వాలుగారి ఆజ్ఞను చదివి వినిపించిరి. సభకు వచ్చినవారు చాలమంది నిరాశులై వెడలిపోయిరి.

కరణంగారి వింతచర్య

(విలేఖరి)

పెదవీడపల్లి ఏప్రిల్ ౨౦

ఈగ్రామము ఖమ్మంతాలూకాలో చేరినది. ఇచట కొందరు యువకులు ఆంధ్రోద్యమ ఉద్దేశ్యములను ప్రజలకు వెల్లడించిరట. దీనిపై బలోతాదారులు కోదుమూరునుండి వెట్టిచాకిరి పుస్తకములను తెప్పించుకొని చదువుకొనిరట, బలోతాదారులు ప్రతిఫలము లేకుండా తాతతండ్రుల నాటినుండి చేయుచున్న వెట్టిచాకిరి అనగా కొరాలుకొట్టుట, పశువులు తెత్తిన పెట్టులోని బండ్లముందర పెనుక పురుకొట్టుట, కట్టెలుకొట్టుట, మొదలగు సమస్తఖాళీపనులు చేయకుండా మానిరట. వెంటనే రిపోర్టులు బయలుదేరినవి. ఇనాములజప్తులకు కొత్తవాయిదాలు ఆరంభమైనవట. వెట్టిచాకిరిమాట వినగనే చిరకాననేషన్ పోలీసు సబ్ఇన్స్పెక్టరు గారు వచ్చి వెట్టిచాకిరిచేయవలయునని బోధించిరట. బలోతాదారులు సుముఖులుగానందున నాలుగుతన్నులుతన్ని "పటోరు చాలాకాకదంగా" అని వెంటనే వెళ్లిపోయారట. ముందు ఏమి చర్యజరుగునో చూడవలసియున్నది.

ఈసంవత్సరము రైతులు కరణంగారికి పల్లి పలములో కిస్తులుకట్టి సక్రమముగా రసీదులు తీసుకున్నారట, దీనివలన ప్రతివారికి కొంత డబ్బు మిగిలినట్లు చెప్పకొనుచున్నారు. ఇదివరకు రసీదులిచ్చు పద్ధతిలేనిది ఈసంవత్సరమువచ్చి చాలాకష్టం కలిగించినదనుచు గ్రామాధికారి క్యాంపుగహముపచ్చి కేంద్రసంఘమువారిలో చేరి సర్కారీసిస్తులు ఇవ్వవద్దన్నారని తహశీలులో రిపోర్టుచేశారట, మాల్ వారు న్యాయమును తెల్పుకొనెదరని నమ్ముచున్నారు.

ఈగ్రామములో పదిసంవత్సరముల క్రిందట చనిపోయినవారి విరాసతులు ఇంతవరకు కాలేదట. మంత్రివల్లి కట్నాలు పకటి చందుపాపలు సమర్పించుకొన్నారు. అవలు జరపదట. కమక ఈలాంటి విషయాలన్ని ఉన్నతాధికారులు విచారించి న్యాయమును ప్రసాదింపప్రార్థన.

హరిజనులకు కొండజాతులకు మధ్యరాష్ట్ర ప్రభుత్వ సహాయము

హరిజనులలోను, అనాగరికులలోను విద్యావ్యాపకమునకై మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారు గ్రాంటులనొసగిరి. హరిజనులకు రు ౯౫,౦౦౦, అనాగరికులకు రు ౧౯,౫౦౦, ప్రాథమిక పాఠశాలల [illegible] విద్యార్థులకు [illegible]. ప్రతిసంవత్సరము రు ౫౦౦౦ లు చందాల మూలముగా కాని యిచ్చుచున్నారు. [illegible] అనాగరికులలోని హరిజనుల విద్యవ్యాపింపజేయుటకై ఖర్చుపెట్టవలెనని నిర్ణయించిరి.

సరిహద్దు గాంధీగారి నిరశనవ్రత విజయము

సరిహద్దురాష్ట్ర గ్రామస్థులు అహింసాసిద్ధాంత మవలంబించుటకు తీర్మానించుకొనుట

పెషావర్: ఏప్రిలు ౨౦

ఎత్రచోక్కా వాలంటీర్లను, పఠాన్లను కలహించుకొనిరి సంక్షుభిత మూడు దినములు నిరశనవ్రతముపట్టిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారును నేటితో వ్రతము చాలించిరి అసోషియేటెడ్ ప్రెస్ విలేఖరి వారిని సందర్శించుటకు వచ్చినప్పుడు వారు మిక్కిలి ఉల్లాసముగా నుండిరి. ఎత్రచోక్కా వాలంటీర్లలో బాధ్యతగల ఒకఉద్యోగివచ్చి యీ కలహము పఠాన్లకును గ్రామస్థులకును జరిగినదనియు, యెత్రచోక్కాలవారు దీనిలో జోక్యముచేసికొని కలహము తీవ్రరూపము దాల్చకుండ అప్పుడే యత్నించిరనియు వచ్చుచెప్పిరట.

అంతట ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ గారు యెత్రచోక్కాల సంఘములో చేరని పఠానులకుకూడ ధర్మము అహింసాతత్వమును గురించి తెలియపరచవలెననిరి

గఫర్ ఖాన్ గారి దీక్షకు ప్రతిఫలముగా వివిధగ్రామములలో బహిరంగసభలు జరిపి, అహింసాసిద్ధాంతము నవలంబించుటకు నిశ్చయించి తీర్మానములు గావించిరి.

బెంగాలు అసెంబ్లీ ముస్లిము పక్షముల సమ్మేళన యత్నము

కలకత్తా: ఏప్రిలు ౨౦

[illegible]

సత్యవతీ దేవిగారి అరెస్టు

న్యూఢిల్లీ ఏప్రిలు ౨౨

[illegible]

బొంబాయిలో అరెస్టులు

బొంబాయి ఏప్రిల్ ౨౧

[illegible]

ట్యూనిస్‌లో అల్లరులు

పారిస్ ఏప్రిల్ ౨౧

[illegible]

ఫ్రెంచివిమానము బూడిదయగుట

[illegible]

జపాను ఇటలీ వర్తకుల రాయబారము

బొంబాయి ఏప్రిల్ ౨౦

[illegible]

గోలకొండపత్రిక

బహుధాన్య నామ సంII చైత్ర బII ౧౦
సోమవారము
హైదరాబాదు

జీవకారుణ్యసంఘ నివేదిక ౧౩౪౬ ఫ.

నవాబ్ సర్ అమీన్‌జంగ్ బహదర్‌గారి అధ్యక్షతన హైదరాబాదు జీవకారుణ్య సంఘము Socity for the prevention of Cruelty to Animals) ౧౩౪౬ ఫ. లో చేసిన సేవను గూర్చిన నివేదిక మాకు అందినది. నివేదన సంవత్సరమందు ఈ సంఘమునకు సభ్యుల చందాలవలనను, విరాళముల వలనను వచ్చిన ఆదాయము రూ ౨౫౧౦ ౬-౯-౯ లు. సంఘముయొక్క ప్రధాన కార్యాలయ నిర్మాణము కొరకై ప్రభుత్వము వారిచ్చెదమనియుండిన రూ ౧౬౦౦౦ లును నివేదన సంవత్సరమందే చెల్లించబడెను. ఇంతేగాక ప్రభుత్వమువారు నెల ౧ కి రూ ౕ౦౦ లిచ్చుటకును నివేదన సంవత్సరమునుండియే ప్రారంభించిరి. కాని ప్రధాన కార్యశాల నిర్మాణమునకు స్థలము సంవత్సరాంతము వరకుకూడ చౌకగా లభించలేదు.

జీవకారుణ్య సంఘమువారు ఉస్మాన్‌గంజులో పూర్వసంవత్సరమందు కట్టించి జేసియుండిన తాత్కాలిక వైద్యశాల నిర్వహణా భారమును నివేదనసంవత్సరమందు తామే పూనిరి. ఈవైద్యశాలయందు ౯౭౩౬ మృగములకు ధర్మముగా చికిత్సచేయబడెను. మొత్తముపై ఈ వైద్యశాల బండ్లవారలకు ఎక్కువగ ఉపయోగించు చుండుట సంతోషించ దగిన విషయము.

ఎన్నిమారులు చెప్పినను మృగములను బాధించుట మాననందుకై నివేదన సంవత్సరమందు ౭౩౯ మందిపై న్యాయస్థానములో చర్యగైకొనబడెను. ౧౩౪౩ ఫ.లో ఇట్లు చర్య గైకొనబడిన వారి సంఖ్య ౧౫౭ మాత్రమే. కనుక నివేదన సంవత్సరమందు అభివృద్ధి గమనింపదగియున్నది. ఇట్లు న్యాయస్థానమునకు తేబడినవారలలో ౧౨ మందికి తప్ప తక్కిన ౭౨౫ మందికిని రూ౨౦౬ లు జుర్మానాలు విధించబడి యుండుటయు జీవకారుణ్య సంఘమువారి కృషికి గౌరవమొసంగు విషయమైయున్నది. ఇంతేగాక సంఘముయొక్క ఏజంటులు పశువులు త్రాగు నీటితొట్టెల పారిశుద్ధ్యమును కాపాడుటయందును శ్రద్ధవహించిరి. నివేదన సంవత్సరమందు సంఘముయొక్క పని హెచ్చుటచే, దానికి తగినట్లు ఆపని చేయుటకు క్రొత్తగా కొందరు నియోగించబడిరి.

సంవత్సరము మధ్యన ఒక మృగప్రదర్శనము జరిగెను. కాని చేసినప్రయత్నములకు తగినంతమంది ప్రదర్శనమున పాల్గొనలేదు. అయినను కొన్ని బహుమతులు (వెండి కడియములు, నగదు) ప్రోత్సాహము కలిగించుటకై సంతోషముతోనుండు మృగములను తెచ్చినవారల కొసగబడెను. రెండెడ్ల బండ్లలోను ఒంటెద్దు బండ్లలోను ఎక్కువకెక్కువ లాగించదగిన బరువు ప్రమాణమును నిర్ణయించుటకై పురపాలక సంఘమువారింకను ఆలోచించు చుండిరి. కుక్కలను ఎక్కువ బాధలేకుండ చంపివేయుటకు మార్గములనుగూర్చిన ఆలోచనలుముగియలేదు కుక్కలనుచంపవలసిన అవసరమే లేకుండ వాటివలన మనుష్య ప్రాణములకు బాధ రాకుండ చేయుటకై మార్గములను గూర్చికూడ సంఘమువారాలోచించుట ధర్మము.

హైదరాబాదు జీవకారుణ్య సంఘముకు గుల్బర్గా, వరంగల్లు, ఔరంగాబాదు, నాందేడు, బీడు జిల్లాలలో శాఖాసంఘములు గలవు. అన్నిటిలోను గుల్బర్గా సంఘమందే సభ్యులు ఎక్కువగ కనబడుచున్నారు. తక్కిన శాఖాసంఘముల సభ్యుల సంఖ్యకంటె ఈ సంఖ్య రెండు మూడింతలు హెచ్చుగానున్నది. ఔరంగాబాదు సంఘమును, గుల్బర్గా సంఘమును జీవకారుణ్యమును గూర్చిన ప్రచారము జరిపించెను బీడులో ప్రజలనుండి తగినంత ప్రోత్సాహము లభించనందున పనివిశేషము జరుగలేదు.

జీవకారుణ్య సంఘము వారు ప్రజల సహాయమును, ఇంకను ఎక్కువగ పొందినప్పుడు, వారి పనులు ఇప్పటికంటె విస్తరించగలవు, అపుడు వారిసేవ వలన ఇప్పటికంటె ఎక్కువ జంతువులు ఉపయోగము పొందగలవు. కనుక అట్టి ప్రజావిశ్వాస బలమును సంఘమువారు అధికముగా సంపాదించగలరని ఆశించుచున్నాము.

భారతీయనర్తకి మేనక యూరపు సంచార విజయము

బొంబాయి. ఏప్రిలు ౨౦

[illegible]

విద్యామందిర విధానము

౫ వేల దరఖాస్తులలో ౧౬౬ గ్రహించబడుట

వార్ధా ఏప్రిల్ ౨౦

[illegible]

౫౦ స్పెయినులో దేశద్రోహులకు మరణశిక్ష విధించబడుట

బార్సిలోనా ఏప్రిల్ ౨౦

[illegible]

చైనాలో క్రొత్త సన్నాహములు

హాంకాంగ్ ఏప్రిల్ ౨౦

[illegible]

ఆక్టో ప్రభువుపై దేశద్రోహ పరాధము

బెల్జియమ్ ఏప్రిల్ ౧౯

[illegible]

రుమేనియాలో ఫాసిస్టుల కుట్ర

బుఖారెస్టు: ఏప్రిల్ ౨౦

[illegible]

బ్రిటనుకు అమెరికా విమానములు

లండను ఏప్రిల్ ౨౦

[illegible]

ప్యాలెస్టైను అల్లరులు

జెరూసలేమ్: ఏప్రిలు ౨౦

[illegible]

కీ. శే. సర్ మహమదు ఇక్బాల్ గారు

లాహోరు. ఏప్రిలు ౨౦

[illegible]

సంయుక్త రాష్ట్రపు జమీన్‌దారీ రైతుల చట్టము

బిల్లు ప్రవేశపెట్టుటకు గవర్నరు ఆమోదించుట

లక్నో, ఏప్రిలు ౨౦

ఈస్టరు సెలవులు ముగిసినపిదప సంయుక్త రాష్ట్ర అసెంబ్లీ నేడు మరల సమావేశమైనది. అపుడు జమీందారీ రైతులచట్టముపై చర్చలు ప్రారంభమైనవి. ఈచట్టము ౧౯౨౬ నాటి చట్టమును, ఆగ్రా టెనెన్సీచట్టమును రద్దుపరచి రైతులకు హక్కులొసగుచున్నది.

రఫీఅహ్మద్ కిద్వాయి గారు బిల్లును ప్రతిపాదించిరి. సంయుక్తలో సుప్రసిద్ధ జమీందారుడు, ప్రతిపక్ష నాయకులును అగు ఛటారీ నవాబుగారు యిట్టిబిల్లును ప్రవేశపెట్టుటకు గవర్నరు అనుమతి కావలెననిరి.

అంతట అడ్వొకేటుజనరలు లేచి ఆ విషయము ప్రభుత్వమును గవర్నరును తమలో తామాలోచించుకొనవలసినదేకాని దానిపై స్పీకరు రూలింగునివ్వ నవసరములేదనిరి.

అంత స్పీకరు పురుషోత్తమదాస్ టాండన్ గారు యీవిషయమై గవర్నరుతో సంప్రదించెదననిరి.

పిదప స్పీకరుగారు బిల్లును ప్రవేశపెట్టుటకు గవర్నరు అనుమతించెనని [illegible]

టార్టోసానగరము పరశురామప్రీతి యగుట

పారిస్ ఏప్రిలు ౨౦

టార్టోసానగరము వెలుపల ఉత్తరమునవున్న పేటలలో నేడు ఘోరయుద్ధము జరిగినది. నగరము నుండి సామాన్యప్రజలందరు వెళ్లిపోయిరి. నగరములో అనేకచోట్ల మంటలు బయలుదేరినవి.

షాహీద్‌గంజ్ సమస్యలో రాజీ

సిక్కులు సంసిద్ధముగ లేరని తారాసింగ్‌గారు ప్రకటించుట

లాహోరు. ఏప్రిల్ ౨౦.

అఖిల భారత మజ్లిస్ అహ్రారు కేంద్ర కార్యవర్గము నేడు అత్యవసరసమావేశము జరిపి, షాహీద్‌గంజ్ సమస్య సందర్భమున ముస్లిము లీగు నిశ్చయములననుసరించి సత్యాగ్రహమును నిలిపివేయవలెనన్న విషయమునుగురించి ఆలోచించెను. ౫గంటలు వాదములు, చర్చలు జరిగిన పిదప ఏనిశ్చయమును తేలనీకుండ చాలించిరి.

నేడు యథాప్రకారము ౫గురు అహ్రారు వాలంటీర్లు షాహీద్‌గంజ్ కుబయలుదేరి అరెస్టయిరి.

మాస్టర్ తారాసింగ్ గారు యీ షాహీద్‌గంజ్ సమస్యపై ముస్లిము లీగు తీర్మానమును గురించి యీక్రింది ప్రకటనను గావించిరి.

"ఒక్క సిక్కుమతస్థుడుగూడ ఏవిధముగానున్న వాడైనను ముస్లిములతో షాహీద్‌గంజ్ విషయమై రాజీపడుటకిష్టపడినట్లు తెల్పియుండలేదు. పంజాబు అసెంబ్లీలో సర్ సికందర్ హయాత్ ఖాన్ గారు ప్రకటనగావించిన పిదపకూడ శిరోమణి గురుద్వార్ ప్రబంధక సంఘము వారు ముస్లిములతో యీవిషయమై రాజీపడుట [illegible]

[illegible]

వివాహ కట్నము

[illegible]
[illegible] ప్రాయమగునని నమ్ముచున్నాము.

బూ. రామకృష్ణారావు
బూ. హనుమంతరావు
కార్యదర్శులు:

స్పెయినులో ఫ్రాంకోజయము వలనరాబోవు అనర్థములు

ఈడెన్‌గారి రాజీనామా రహస్యము

మా ప్రత్యేక రాజకీయ విలేఖరి

ఈవ్యాసమందు స్పెయినుయొక్క ప్రస్తుతచరిత్రను అర్థముచేసికొనుటకు అవసరమైన పూర్వచరిత్రమున్న ౫ అంశము లన్నియు చర్చించబడియున్నవి. వ్యాసప్రారంభమందే వ్యాసకర్తగారు "ఈవ్యాసము ను అచ్చొత్తించునంతలో స్పెయినుజనరల్ ఫ్రాంకోగారి హస్తగతముకావచ్చును" అనిభయమును వెల్లడించినారు. వారి భయము నిజమైపోయేను. ఈ ఏప్రిల్ ౧౯వ తేదినాడు, జనరల్ ఫ్రాంకోగారు బర్గోసునుండి "మేము యుద్ధములో గెలిచినాము" అని బ్రాడుకాస్టు చేసినారు అంతేగాక ముందుకు స్పెయినులో తమవిధానమును ప్రకటించుచు గొప్పభూసేనను, నౌకాసేననుపెట్టి, స్పెయినును గొప్పదేశము చేయుగలమనినారు.

గో. ప. సం

స్పెయినుదేశము ఇమడిపోక పోవుచున్నటికిని యిప్పటికీమాత్రము అది ఫ్రాంకోవాన వాని దగు ఫ్రాంకోచేతిలో పడిపోవునట్లు తోచుచున్నది యీవ్యాసమును అచ్చొత్తు నంతలో స్పెయిను జనరల్ ఫ్రాంకోగారి హస్తగతము కావచ్చును, ఏలనన వారు యీవారములో చాలా త్వరగా జయలక్ష్మిని చేకొనుచున్నట్లు కానిపించుచున్నది

స్పెయినుదేశములో యీ రా సంవత్సరములలో ౪ మార్లు విప్లవములు సంభవించినవి ఇన్ని యీవిప్లవములన్నిటకు మన్వయించు కొనవలయునన్న యీదేశమునందుయొక్క పూర్వచరిత్ర కొంత కనుగొనవలయును.

పూర్వచరిత్ర

స్పెయిను దేశము మన హిందూదేశమువలెనే ఒకప్పుడు ఎనగా ౧౬౦౦ సంవత్సరము లకిందట మహావైశ్వర్యములతో తులదూగుచుండెను కొలంబస్ యీదేశమునకు పశ్చిమమునే హిందూదేశము కనుగొనవలయునని పశ్చిమమునకు పోయి అమెరికా దేశమును కనుగొనెను తరువాత యీదేశము యొక్క ఖ్యాతి ఎక్కిపోయెను. స్పెయినురాజు దక్షిణ అమెరికాను ఉత్తర అమెరికాలోని మెక్సికోకును చక్రవర్తి య్యెను. అమెరికాయొక్క బంగారంతయు స్పెయినుదేశమునకు వచ్చెను. లేయే యింగ్లాండు రాణియైన ౮వ హెన్రీ అరాజాయొక్క కూమార్తెను దెచ్చి తనకొమారునికి చేసికొనియెను కాని దానికి అధోగతి త్వరలోనే వచ్చెను వారి నౌకాబలమును యింగ్లాండురాణి యను ఎలిజబెత్తు జయించెను. క్రమక్రమేణ యింగ్లాండు, తదితరు లనుకొనుచున్న దక్షిణ అమెరికాలోని రాజ్యములన్నియు, స్వతంత్రరాజ్యము లయ్యెను. అందుచే వారి శక్తిసామర్థ్యములు తగ్గిపోయెను ఇప్పుడు వారికి ఆఫ్రికాలోని మొరాకోతప్ప మరెక్కడను సామంతరాజ్యములు లేవు తరువాత నెపోలియను చక్రవర్తి దీనిని జయించ్చుకొనును జేసెను తుదకు దానికి తనఅన్నగారిని రాజుగాజేసెను నెపోలియనుయొక్క అంతమునకు ఇదియే ముఖ్యకారణమందురు నెపోలియను పోగా యథాప్రకారము దీనికిగూడ పూర్వపురాజా వచ్చెను, గాని యూరోపుఖండము లో ఇదియొక గొప్పసామ్రాజ్యముగా నుండజాలకపోయెను ఇందుకు మూడుముఖ్యకారణములు.

౧) నిరుపేదతనము,
౨) అవిద్య,
3) మూర్ఖత.

మనదేశములో వలెనే యీమూడుపిశాచములు వీరిని ఇప్పటికిగూడ బాధించుచున్నవి

అధునిక చరిత్ర

ఈకష్టములిట్లుండ వీరి దురదృష్టమువలన వీరికి ౧౩వ అల్ఫాన్సో రాజాయెను. ఇతడు రాజులలో అధమాధముడని చెప్పవచ్చును. వీరు రాజనీతి నేర్చుకొనుటకు ఇంగ్లాండునందే యుండి. తుదకు ఇంగ్లాండు రాకుమారినే వివాహమాడిరి కాని వీరికి ఇంగ్లీషురాజజ్ఞానము కలుగకపోయెను జర్మను కైజరును అనుసరించెను తుదకు ౧౯౨౩ సంవత్సరములో పదభ్రష్టులయ్యెను వీరు రాజాగానుండగా ప్రజలు రెండుమూడుపర్యాయములు తిరుగబడిరి. కాని వీరికి డిరివరా అను మిలిటరీనాయకుడు సహాయభూతుడుగా నుండెను. తుదకట్లో తనపదవి నిలుపుకొనుచుండెను. కాని ౧౯౩౦వ సంవత్సర మప్పటికి డిరివరాగూడ లేకపోయెను తనకుగల ఆస్తినంతా ఫ్రెంచిదేశమునకు పంపివేసి తానుగూడ రాత్రికిరాత్రియే దేశమువదలి పారిపోయెను.

తరువాత విప్లవనాయకుడగు జామోరా స్పెయినుదేశమునకు అధ్యక్షుడాయెను అప్పటికి అక్కడ మూడుపార్టీలుండెను.

౧) ఫ్రాంకీవాదులు, వీరినాయకులు డిరివరా కొమారుడైన చిన్న డిరివరా.

౨) మధ్యవర్తులు, వీరినాయకులు జమోరాగారే.

3 సామ్యవాదులు వీరినాయకులు ప్రస్తుతము అధ్యక్షులుగానున్న అజనాగారు యీ ప్రజాపక్ష రాజ్యము వచ్చిన రెండుసంవత్సరములలోనే సామ్యవాదులు చాల గడబిడ చేసిరి తుదకు కాటిలోనియాలో విప్లవమును ప్రారంభించి అక్కడ కమ్యూనిస్టు గవర్నమెంటును స్థాపించిరి కాని జామోరగారు దానిని తన సైన్యశక్తితో అణచివేసెను ముఖ్యనాయకుడైన అజాన మొదలగువారు ఫ్రెంచిదేశమునకు పారిపోయిరి తరువాత కొన్నిరోజులకు దేశములో మళ్లీ కలవరము కలిగెను ఇది జమోరా గవర్నమెంటుమీద ప్రతిక్రియ అని చెప్పవచ్చును ఇప్పుడే ఎలక్షనులుగూడ వచ్చెను. ఇందులో జామోరా గవర్నమెంటునకు అపజయము కలిగెను, సామ్యవాదులు పార్లమెంటునకు అధిక సంఖ్యాకులుగా వచ్చిరి జామోరాను అధ్యక్షపదవినుండి తొలగించిరి అజనా అధ్యక్షుడయ్యెను, వీరిఅనుచరులు త్వరగా స్పెయినును కమ్యూనిస్టు రిపబ్లిక చేయవలయునని అనుకొనిరి, ఆఉద్దేశ్యముతో పెద్దవారిమాటలువినక మతపిశాచముతో పీడింపబడుచున్న యీదేశములో యీక్రింద నుదహరింపబడిన సంస్కరణములు తక్షణమే చేసిరి

౧) చిరుదముల (టైటిల్సు) తీసివేసిరి

(౨) చర్చిల తదితర మతసంస్థల యొక్క ద్రవ్యమును లాగుకొనిరి ఇందులో కొందరు మతగురువులను హింసించిరి అందుచే వారు దేశములో వీరికి ప్రతికూలప్రచారము చేయుదొడగిరి.

( ) సైన్యములో మార్పులు కలిగింపదొడగిరి. మీదుమిక్కిలి వీరి అతిశయములవలన సామ్యవాదులుతప్ప తక్కినవారందరు అనగా మూడరేట్లు ఫ్రంకీవాదులు (అనగా రాజా తిరిగి కావలయునను వారు) మతశాఖవారు ఏకమైరి వీరికి మిలిటరీపోలీసు ఎప్పుడడిగిన అప్పుడు సహాయము చేయుటకు సిద్ధముగా నుండుటయేగాక వీరితో ఏకమయ్యెను పైగా వీరి మతదూషణ వలన ఆఫ్రికాలోని మూర్సు (వీరు మహమ్మదీయులు) వీరుగూడ యిందులో కలిసిపోయిరి వీరికి జనరల్ ఫ్రాంకో జనరల్ మోలా నాయకులైరి యింతవుండినప్పటికి వీరి విప్లవము ఏమాత్రము ముందుసాగకపోవును కాని స్పెయిను కమ్యూనిస్టు అగుట చూచి ముస్సోలినిక, హిట్లరునకు ఆగ్రహము కలిగెను యేలయన స్పెయిను దేశమునకు రాజులో వారు మధ్యధరా సముద్రమునకు రాజులని చెప్పవలసియున్నది. అందుకనియే యింగ్లీషువారు జీబ్రాల్టరు వారివద్దనుండి గుంజుకొనిరి. ముస్సోలినికి మధ్య ధరాసముద్రములో కమ్యూనిస్టుబలము హెచ్చినచో తను యిటలీకేగాక తమ సామంతరాజ్యములైన లిబియా, యిరిట్రియా (యివిఅన్నియు మధ్యధరాసముద్రము నానుకొనియున్నవి) వీనిఅన్నిటికిని ముప్పువచ్చునని తెలియును. అందుచేతనే జనరల్ ఫ్రాంకోతో రాయబారము సాగించెను. జనరల్ ఫ్రాంకో మూర్ దేశమునుండి మొరాకోకు వెళ్లెను, విప్లవజండాయెత్తెను మొట్టమొదట గవర్నమెంటువారిది అంతగొప్పదని అనుకొనలేరి, ఇంతలో తమసైన్యములో ముఖ్యభాగము వారితో చేరిపోయెను. ముఖ్యముగా వీరికి జనరల్‌లులేకపోయిరి ఇంతలో హిట్లరు, ముస్సోలిని తమ సైన్యమును వాలంటీర్లుగా స్పెయిను దేశమునకు పంపిరి. దానికిదోడుగా యింగ్లీషువారు ఫ్రెంచివారు న్యూట్రాలిటీపాక్టును చేసిరి. యిందుచే రష్యావారికి తగినంతసహాయము చేయుటకు వీలుకాకపోయెను పైగా అంటుకొనియున్న పోర్చుగలువారు ఫ్రాంకోపక్షమైరి. అందుచే భారతములో చెప్పినట్లు.

"నా చేతను, నీ చేతను! వరమడిగిన కుంతిచేత వాసవు చేతన్, ధర చేతన్ సురచే వరయాగను బ్రహ్మ సారథి చేతన్"

యీ కారణములవలన గవర్నమెంటు శక్తి నాటికి సన్నగిల్లెను వారు మూడున్నదినములు అనగా ౧౯౦ మాసములకు ఉంటుకొనివారన్న అది శక్తియని చెప్పవచ్చును కాని యీ శక్తి దినము లుండగలదు, యిప్పుడది ఇమడిపోతున్నది కనుక యిప్పుడు మకరము చేత ... గణమును రక్షించుటకు శ్రీవిష్ణువు ఎట్లువచ్చె ... అట్లే ప్రభుత్వమువారికి రష్యాయో లేక ... సో అడుగవచ్చునా సరి. లేకపోయిన ... ఫ్రంకీవాదుల అనగా ముస్సోలిని హిట్లరు చేతులలో బడిపోవును. ఇందువలన ఎన్ని ... అనర్థములున్నవి.

భావి సంగతులు

భావిసంగతుల గూర్చి వ్రాయుట ... ర్థము కాని వ్రాయకతప్పదు, స్పెయిను ఫ్రంకీవాదుల చేతులలో బడుటచే ముస్సో ... ని శక్తి మధ్య ధరాసముద్రములో ... హెచ్చిపోవును. అందుచే యింగ్లీషువారి ... ల్టర్ ఎందుకు పనికిరానిదైపోవును. కొంత ... యీడెన్ స్పెయిను సమస్య పరిష్కరించు ... వరకుముస్సోలినితో మాటలుసాగనివ్వను ... చెప్పెను, కాని స్పెయినులో ఎక్కడ ... తదితరవస్తువులు యింగ్లీషువారిచేతులలో ... వి. యిప్పుడు ఫ్రాంకోతో ముస్సోలిని ... స్నేహము జాపకపోయిన తమపై పోటు ... వచ్చునని ఇంగ్లాండులోని ఫ్రంకీవాదులు ... బర్‌లేన్‌గారిని కష్టపెట్టసాగిరి. తుదకు ... లేన్‌వారి వశుడాయెను యీడెన్ రాజీ ... యిచ్చెను. కాని దీనివలన యింగ్లీషువారికి ... దున్నది ముసల్లి పండగ, యీడెన్ ... తరువాత నే ఫ్రాంకోగారికి యింతత్వ ... జయము కలుగుచున్నది. లేనిచో ఫ్రాంకో ... గతి వేరయ్యెడిది. ముఖ్యముగా ఫ్రాంకో ... వలన ఫ్రాంసు దేశమునకు అధికకష్టము, ... గలుగనున్నది. రాబోవు యుద్ధములో ... రికి యిరుప్రక్కల శత్రువులైపోయిరి. ... హిట్లరు యీప్రక్క ఫ్రాంకో పైగా ... అన్నికొట్లాటలు యిటలీలో ఫ్రాంసుగ ... గునో ౧౯౧౪ మహాసంగ్రామములో ... ను మధ్యవర్తిగా నుండుటచేతనే ఇంగ్లీషు ... (బ్లాకేడ్) అంతజయమొందెను గాని ... సముద్రపు ముట్టడి జరుగజాలదు. పైగా ... వు సంగ్రామములో స్పెయిను, జర్మని, ... యొకదిక్కున, ఇంగ్లీషువారు ఫ్రెంచివా ... మ్యూనిస్టు రష్యానే శరణుజొచ్చవలసియు ... ను. కాని స్పెయిను విప్లవము రాబోవు ... మును దగ్గరకుతెచ్చుచు రాబోవు యుద్ధ ... క్క చిన్న చిత్రమును భూలోకమున చూ ... నది

కాకతీయ చరిత్రయందు కొన్ని క్రొత్త అంశములు

శ్రీ శేషాద్రి రమణకవులు

కాకతీయ చరిత్రము సప్రమాణముగా వ్రాయుటకు పూర్వ శాసనములు పరిశోధించు సందర్భమున చరిత్రకారులు పరిశీలింపని కాకతీయ శాసనములు శ్రీ జయంతి రామయ్య పంతులుగారు ప్రచురించిన శాసన పద్యమంజరి యందు తెలిసికొంటిమి. చరిత్రాభిమానుల యుపయోగమునకై అందుకొన్నిటిని కుదురుగా నుదహరించుచున్నారము.

నాగల్లు శిలా శాసనము

ఇది పద్యములతో నున్నది. శాసన కాలము తెలియరాదు. శాసనకర్త కాకతి గణపతిదేవునకు ముఖ్యమగు దేవాలయము ప్రతిష్ఠించినాడు బచ్చు నాయకుడు. ధర్మస్థాపకుడు. ఈ పద్యములందు బచ్చు నాయకుని ప్రశంసయు కలదు. అనపోతనాయకులు కాకతీయ గణపతి కాలమునందు కృష్ణాజిల్లా నందిగామ ప్రాంతమున రాజకీయ వ్యవహారములు జరిపినట్లు తెలియుచున్నది.

చేబ్రోలు శాసనము

కళింగచోళుని వంశజుడగు సూర్యవంశజుడగు ఓపిలి సిద్ధనదేవచోడ రాజు కన్న తెలుగుచోడుల చరిత్ర. ఈశిల్ప గ్రామమున చోడరాజుల పద్యశాసనములు చెక్కబడినవి. అందు గణపతిదేవుని ప్రశంసగల ప్రశస్తి శాసనము మిగుల విలువగలది.

౧. శక వివత్సృతిమీద విది
తంబుగ నోపిలి సిద్ధవిన్న వి
ద్ధనపు నమంగుడమ్మున ప్ర
తాపమునంజని కమ్మనాడునే
లావి గణపత్య ధీశుచయు
నూరి కరాజ్యవహించి యేలెంభా
వసుగు నాటుచేలున
వక్ర పరాక్రమ విక్రమంబునా

శాసన కాలము శా.శ. ౧౧౬౮ ఓపిలి సిద్ధ దేవచోడుని తమ్ముని పేరు శాసనాంతరమున యామున గ్రహింపవలసియున్నది. శాసనము వలన ఓపిలి సిద్ధదేవచోడ రాజు గణపతిదేవునకు ముఖ్యముగా దానము గావించినట్లు చెప్పబడుటచే శాసన కాలము నాటికి సంపూర్ణముగా మండలమునందలి అభిషేకము... కాకతి గణపతిదేవుని యనుగ్రహమున వశమైనదనియు నాటనుండి కాకతీయుల సామంతులనియు తెలియుచున్నది.

దుగ్గిరి శాసనము

ఈపద్య శాసనస్థాపకుడగు దామనామాత్యు గణపతిదేవుని కార్యనిర్వాహకుడు. పోచమంత్రి కుమారుడు శా.శ. ౧౧౭౩లో నితడు... ఉత్తరేశ్వరాలయము కట్టించినాడు. ఈతని తల్లి మారాంబ తండ్రి... ఇతరవివరములు తెలియవు.

గణపేశ్వరము శాసనము

సమస్తరాజన్య చూడామణి కిరణరంజిత పాదపద్ముడు కాకతి గణపతిదేవుని వాకిలికి అంగరక్షకుడుగ పెద్ద నివినాయకుడుండెను. అనంతరము ఈ నివినాయకుడు గణపతిదేవుడు వెలనాటిచోడులు జయించినపుడు వెలనాటికి నాయకుడై యుండుట కృత్తులుబడసి ఓరుగంటిని విడిచి కృష్ణామండలమునకు చేరెను. ఈ నివినాయకుని తనయుడగు పోలయనాయకుడు కాళి నాయకుడును పట్టినాయకుడును గణపతిదేవుని కాలమున ప్రఖ్యాతులై వెలనాటికి రాజధానిగనుండి గణపేశ్వరాలయము గట్టించి గణపేశ్వరమను గ్రామమును బొందుపాటు గావించిరి. వీరి చరిత్ర కొంత కవరిచితులు.

దుర్గి శాసనము

కాకతీయ గణపతిదేవుని యాస్థాన విద్వాంసుడగు నాయిపండితుడు దుర్గిగ్రామములో వంకేశ్వరదేవుని ప్రతిష్ఠ గావించెను. అతడు నందలి స్తంభము ఫలమునుబట్టి శా.శ. ౧౧౭౭లో పెదకూరపాటి గోపశౌరి మరల స్తంభము ప్రతిష్ఠించి అతని గణపతిదేవుని విద్వాంసుడగు నాయిపండితుడు మున్నూరు సంవత్సరములకు ముందు నిర్మించినట్లు చెప్పినాడు. ఈనాయి పండితుని ప్రతిష్ఠచేయు ధ్వజస్తంభముతో పాటు దానశాసనము కూడ శిథిలమై యుండును. వాఙ్మయశోధకులకు నాయిపండితుడు అపరిచితుడు.

తిమ్మాపురము శాసనము

శాసనకాలము ౧౧౭౩ శా.శ. శాసనస్థాపకుడు సబ్బాయ కులోత్తుంగ చోడ గొంకరాజును ఇష్టభృత్యుడు. ఈతడు వేశ్యాపుత్రుడు. మాబవాడరాజు అనపోతనను సాక్షిగా జనించెను. ఈయన గుణశీలములలో మేనకను ఊర్వశిని మించినది. పవళ్లపోలు పండిత్య రాజ్యమున సర్వజ్ఞత ఈ పుత్రిక శోకము పైనొ్రిన గొంకన్నపాలునికి ప్రియురాలు. కావున వేశ్యావంశమునకు సందియము లేదు. కోరమల్లయగు కామయ మహాపిరుడు. ఈతడు కంచెరలకోటయొద్ద గొంకరాజాపక్షమున గణపతిదేవుని సేనతో పోరి వీరమరణము నొందెను. ఆయంశ మీక్రింది పద్యమునందు గలదు.

కం॥ అనికంచెరువుల కోటను
గణపతి సైన్యంబు నోడించి ఘనుగొంకమహీ
మనవిగా మెప్పించి కురాం

గనలకు గామయసనిరే గాముడుమహాసీ

గొంకరాజు గణపతిదేవుని కాలము రాజ్యము చేయుచున్నటుల దోచుటచే తరువాత నీతడు సామంతుడై యుండవచ్చును. కామనితమ్ముడు సరణము కాకతి గణపతితో అన్న పోరాడి మరణించినట్లు చెప్పుటచే గణపతిదేవునకును గొంకరాజునకును సంగరము జరిగినది సత్యము.

కాకతిప్రోల నిర్ధూనుడనను బిరుదము ప్రకటించుకొన్నది యీవెలనాటి గొంకభూపాలుడె. రుద్రదేవుని యనంతరము ఈతడు రాజ్యమునకు వచ్చియుండెను. అంతకుము న్నె మరణించియున్న కాకతి ప్రోలభూపాలుని నెట్లుచంపెనో యనునది ఇంకను విచార్యము. శాసన పద్యమంజరినుండి కాకతీయులకు సంబంధించిన చరిత్రాంశములింతవరకే గలవు. తక్కిన విశేషముల నింకొక్కమారు నివేదింతుము.

బాలికల ఉన్నతపాఠశాల

మందిర నిర్మాణ నిధికి

౧. రాజా కనకమళ్ల సీతారామచంద్రరావు జమీందారు గారు (ఇదివరకిచ్చిన రు ౨౦౦ కాక) రు ౩౦౦
౨. శ్రీధర వామనరాయకు, బి. ఏ. బారిస్టరు గారు (దేశభక్త వామనరాయకు గారి జ్ఞాపకములో ఇదివరకిచ్చిన రు ౩౦౦ లు కాక) రు ౩౦౦.
౩. శ్రీమతి పింగిలి యశోదాయమ్మగారు, జీళ ముఖుని, హనుమకొండ (ఇదివరకిచ్చిన రు ౨౦౦ లు కాక) రు ౨౦౦
౪. శ్రీ గోపాలపేట రాణీగారు రు ౫౦౦

రు ౧౩౦౦

వాగ్దానములు

౫. శ్రీ రాజాబహదరు, వేంకటరామారెడ్డి ఓ. బి ఇ. స్పెషల్ ఆఫీసరు పర్భణీ గారు (ఇదివరకిచ్చిన రు ౫౦౦ లు కాక) రు ౫౦౦

రు. ౫౦౦

ఇతర విరాళములు

౬. శ్రీయుత అక్కి—నేపల్లి జానకిరామరావు గారు జాగీరుదారు రు. ౭౫
౭. శ్రీయుత బల్లారి సూర్యనారాయణరావు గారు, బి. ఏ. ఎం. ఎల్ కుమారి రాజేశ్వరి వివాహ సందర్భమున వివాహశుల్కము (వాగ్దానము) రు ౫౧

రు ౧౨౬

మొత్తము రు ౧౯౨౬

బూ. రామకృష్ణారావు
మా. హనుమంతరావు
కార్యదర్శులు.

కాంగ్రెసు మంత్రుల మహాసభ

కలకత్తా, ఏప్రిల్ ౨౦

కాంగ్రెసు మంత్రులును, కాంగ్రెసు అధ్యక్షులును అఖిలభారత కాంగ్రెసు పార్లమెంటరీ ఉపసంఘసభ్యులును మేనెల ౧౨, ౧౩, ౧౪ తేదులలో వర్ధాలో సమావేశమగుదురనియు మేనెల ౧౫వ తేదిని వర్ధాలో కాంగ్రెసు కార్యవర్గసంఘ సమావేశమగుననియు తెలియవచ్చుచున్నది.

"గోలకొండ"

బాగంటి భాస్కరలింగశాస్త్రిగారు

సీ. నీ ముఖంబున నెగా నిఖలదేశీయుల
తెలుగువార్తల నెల్ల తెలిసికొనుట
నీ ముఖంబున నెగా నిఖిలకవీంద్రులు
వరకావ్యముల్ బయల్పరచుకొనుట
నీ ముఖంబున నెగా నిఖిల హైందవజనుల్
సమ్మేళనము వార్త సలుపుకొనుట
నీ ముఖంబున నెగా నిఖిలవిద్యాజ్ఞులల్
తమపాండితిం బ్రాప దగులుకొనుట.

తే. గీ. రచ్చపాటించ బుట్టిన దొడ్డపత్రిక
గానకియందు గుణములే గానవచ్చు
అవగుణంబింత కానరాదరవిజాడ
సుందరవనలబూదంద గోలకొండ.

సీ. బహుధాన్యవత్సరం బరుదెంచెభాసుర
విఖ్యాతచరితముల్ వెలయజేయు
ఆంధ్రలోకమునకు కౌతారమో భాషను
వరివృద్ధి కేకెర్ధ బూనుమమ్మ
తెలుగువీరుల దివ్య కవితాప్రపత్తుల
తెలుపగ వెలిచ్చి తెగడుమమ్మ
పూర్వకవీంద్రుల బున్యచారిత్రముల్
సర్వత్రముగదికల్ నింపుమమ్మ.

తే. గీ. చిరతరానందకీర్తి చే చెలగుచుండి
నాంధ్ర జనులకు సాహిత్యమతిశయిల్ల
కూర్మి కృషిసల్పుమందుమో గోలకొండ
పత్రికా రత్నమా నీవు పలువిధముల.

"నాగేశ్వరరాయ నిర్యాణము"

గడియారం రామకృష్ణశర్మ

సీ. అతులతో దారసంగతుడు రాజవరేంద్ర
భూపతి దివికేగ బోవుచాడు
రాజకీయా సముప్రజ్ఞా ధురీణుడో
వీరరుద్రుడు భువి వీడుచాడు
భాషా పరిశ్రమ భావాబ్ధి నోలాడు
కృష్ణరాయలు దివికేగు వాడు
సమరాంగణస్థలీ సవ్యసాచినిబోలు
రామరాయలు వేల రాలుచాడు.

గీ. కంటి దడిబట్టదయ్యె; నీ కరణిజాంధ్ర
సాటి యాంధ్రుల యాశల వేటగలిపి
యాంధ్ర మాతృదరంబున కగ్గి బెట్టి
యాతు పురికేగినావె నాగేశరాయ

సీ. ముద్దులు చెల్లించి ముదిపావ దెందిన
భారతి యొకనికి పట్టునో రా—?
పలుగండములబీగి బయటబడ్డ మహాంధ్ర
పత్రికాపుత్రి యేపాట్లుగనునో?
నిజమానో దారపరణి వరించిన
యేరి కీర్తి కామిని కేలుగొనునో?
యఖిలాంధ్రకోటికి వక్క—జంబైన నీ
దీక్షా నుజన్యకు దిక్కెవండో?

గీ. యూవు దీజంబు వాట మొల్కె—త్తి నట్టి
యాంధ్ర జాతీయవనము వరిధిపుడెవడో?
యంచు దుఃఖంబు నన్నుబడించు నెన్వ
డిట్లు మము వీడి పీడ నాగేశరాయ

నిజాం రాష్ట్రమందు నాలుగు జిల్లాలలో కరువు

కష్టపడుచున్న వారల బాధల తొలగించుటకై ప్రభుత్వము చేయుచున్న సహాయములు

చెరువులు, రోడ్లు, బావుల నిర్మాణము లు,
గద్వాల సంస్థానమునుండి పోయిన ౩౦౦ మంది తిరిగి రప్పించబడుట

హైదరాబాదు [దక్కన్] ఏప్రిల్ ౧౯

ప్రభుత్వ ప్రకటనశాఖవారు ఈక్రింది విధముగా తెలుపుచున్నారు:—

ఈ రాష్ట్రమందు నైఋతిమూలభాగమందలి జిల్లాలలో ముఖ్యముగా మహబూబునగరము, నల్లగొండ, రాయచూరు, గుల్బర్గా జిల్లాలలో వ్యవసాయము స్థితిగతుల గూర్చి వార్తాపత్రికలలో ప్రకటించబడిన వార్తలను బట్టి ప్రభుత్వమువారిచ్చిన ప్రకటన ...


... అదవులన పశువుల మేతకై ధర్మముగా ఉపయోగించుకొనవచ్చుననెడి ఆజ్ఞలు పంపబడెను. అయితే అదృష్టవశమున, అక్టోబరు నెలలో నుంచివర్షము కురిసెను. అందుచే ఎండిపోవుచున్న ఖరీఫుపైరులు తిరిగి చాలవరకు ఉజ్జీవితములయ్యెను. కనుక సాధారణముగా పండువంత ఖరీఫుపంట రావచ్చును. ఖరీఫు పంటపై ... దేవరకొండతాలూకాలలో ... పన్నులు బకాయిందా అనుగ్రహించ... ఆక్టోబరు నెల అంతమున వర్షములు ...

... యాలో పడిఅణాలకంటె ఆకసి పరిణామములో తగ్గియున్నదని తేలినది. పంట యీసాయలో అరణాలకంటె తక్కువయున్నచోట పన్ను బకాయిందా నొసగుటకు అనుమతించబడినది. ఇట్లు బకాయింబాయించబడిన రబ్బీకిస్తీల మొత్తము రూ ౧౩౦,౦౦౦ అగుచున్నది.

... మహబూబునగరు జిల్లాలో తెరిపోయిన చెరువుల మరమ్మతులు ... నిర్మాణము ... గద్వాల సంస్థానమునుండి ...

హెర్ హిట్లరు జన్మదినము

అట్రియా ... ముందుగ ...



బెర్లిన్ ఏప్రిల్ ౨౦

నేడు హెర్ అడోల్ఫు హిట్లరుగారి ౪౯వ జన్మదినము జర్మనీదేశమంతయు మహోత్సవములలో మునిగి తేలుచున్నది. ...

పాంటంగులో జపాను విజృంభణము

హాంకాం ఏప్రిల్ ౧౯

పాంటంగురాష్ట్రపు ఆగ్నేయభాగమున జపానువారు ప్రారంభించిన యుద్ధము తీవ్రముగ జరుగుచున్నది

జమీందారుల ఐకమత్యము

పంజాబుప్రధాని సలహా

గుర్గాన్, ఏప్రిల్ ౧౯

పంజాబు ప్రధాన మంత్రి సర్ సికిందర్ హయత్ ఖాన్ గారు, అంబాలాడివిజను జమీందారుల మహాసభ ... జమీందారుల ... వృద్ధిని బాగుపరచుటయే తనముఖ్యోద్దేశమని తెలిపిరి. జమీందారుల శత్రువులు చేయుచున్న ప్రచారములను గురించి తెలిపి జాగ్రత్తగ మెలగవలయునని హెచ్చరిక నిచ్చిరి.

జమీందారులందు ఐకమత్య ముండవలెననియు జమీందారీ సంఘముల శాఖలను ప్రతిజిల్లాయందు ఏర్పాటుచేసి స్నేహితులెవరో శత్రువులెవరో కనిపెట్టుచుండవలయునని తెలిపి ... కొనరాదని వారిని వేడిరి

The only Leading National *Bi-weekly* of the Andhra Provinces.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA
The only out-standing effective medium for the ventilation of views and grievances of 70,00,000 Andhras of the Premier State

Volume 12 | Hyderabad-Dn. | Monday 25 April 1938 | *Number* 98

వైతాళికసమితివారి "విశ్వదాత" స్మారకసభ

(మావిలేఖరి)

హైదరాబాదు (దక్కన్) ఏప్రిలు ౨౧

అఖిలాంధ్రదేశంతోబాటు, ౨౦-౪-౩౮ బుధవారం "వైతాళికసమితి" వారు విశ్వదాత దినం జరిపారు. శ్రీ వానమలపల్లి కోదండరామరావుగారు అధ్యక్షతవహించారు. విషాదసూచకంగా నల్లపతాకం ఎగురవేయుటతో కార్యక్రమం ప్రారంభమైంది. సమితిసభ్యులైన శ్రీ కొలోజి నారాయణరావుగారు క్రిందటిశాస్త్రాన్ని ప్రతిపాదిస్తూ దేశోద్ధారకుని నిర్యాణంవల్ల కలిగినలోటును తీర్చటానికి మూడుకోట్ల ఆంధ్రులంతరు కలిసినా తీర్చలేరేమో! అది ఆనుమానిస్తు ఆంధ్రభావనికి ఇందువల్ల నష్టమింతంత కాదని చెప్పిరి. ఆపై ఆంధ్రోద్యమస్థాపనాచార్యులగు శ్రీ మాడపాటిహనుమంతరావు పంతులుగారు, కళాప్రపూర్ణుని జీవితసారాన్ని సహజశైలిలో సభికుల కెరుకపరిచారు. శ్రీ ఏ. బి. నరసారెడ్డిగారు తమఅనుభవాలని కొన్ని చెప్పినారు. ఆపై నిజామాంధ్ర ఆయుర్వేద మహాసభ కార్యదర్శులగు శ్రీ వేదాల రామానుజస్వామిగారు కీ. శే. గూర్చిన అన్ని అనుభవాలు చెప్పుతూ స్వరచితపద్యాలు చదివారు. శ్రీ కామాంధమారు వేంకటాచార్యులివారిచే రచింపబడ్డ "ఆశ్రుకణాలు" చదువబడి తర్వాత అధ్యక్షులవారి ఆదేశానుసారం సభికులు లేచి నిలబడి, అర్ధనిమిషం మౌనంతో కీ. శే. ఆత్మశాంతికై ప్రార్థించారు. ఆపై విశ్వబంగా సభముగిసింది.

శ్రీ రాజ్యానం

[illegible]

కాగితముల యంత్రాలయము

[illegible]

శంకరంపేటగంధాలయాభివృద్ధి

[illegible]

సరహద్దు రాష్ట్రమంత్రులను గూర్చి ఆక్షేపణ

వెన్సాయి సన్మానములో పాల్గొనినందుకు

పెషావర్: ఏప్రిల్ ౨౧

నిన్న రాత్రి పెషావరు నగర కాంగ్రెసుసంఘ కార్యకారిణీసంఘము సమావేశమైనది. అప్పుడు చెల్లారాం గారు, పెషావరులో రైలుస్టేషనువద్ద వైస్రాయికి సన్మానము జరిగినప్పుడు దానిలో మంత్రులు పాల్గొనుట కాంగ్రెసువిధానమునకు వ్యతిరేకముగా నున్నదని ఒక అధ్యక్షు మెంటు తీర్మానము గావించబడినది.

అంతట అధ్యక్షుడు తీర్మానమును కార్యకారిణీసంఘము వారు చర్చించికొనుటకై ఆలోచించుచున్నారు గావున ప్రతిపాదకులా తీర్మానము నుపసంహరించుకొనవలెననిరి. దానికి ప్రతిపాదకు డంగీకరించలేదు. అంతట అధ్యక్షులు కార్యకారిణీ సంఘసభలో యిట్టి అధ్యక్షు మెంటు తీర్మానము గావించుటకు వీలుకాదని తీర్మానమును త్రోసివేసిరి.

మద్రాసు అసెంబ్లీసభ్యునిపై మైసూరునిషేధాజ్ఞ

అనంతపురము: ఏప్రిల్ ౨౧

[illegible]

దుండగీండ్రను సహించము

మద్రాసు విద్యామంత్రిహెచ్చరిక

[illegible]

హక్ మంత్రివర్గముల నిల్పుటకు జిన్నాగారిప్రయత్నములు విఫలమగుట

కలకత్తా: ఏప్రిల్ ౨౧

[illegible]

కీ. శే. జయరావుగారు ఐ. సి. యస్

[illegible]

టిక్కెట్టుఖర్చుడిగిన పఠాన్‌కు మహాత్ముని సమాధానము

(మావిలేఖరి)

ఢిల్లీ: [టప్పావ్యాఖ]

[illegible]

బిర్లా మిల్లు కార్మికులకు సమాధానము

[illegible]

ఒక పఠానుకు ప్రత్యుత్తరం

[illegible]

కడపజిల్లాలో వర్షాధారణవిధానపరీక్ష

[illegible]

నిజాం రాష్ట్ర భూసార పరిశోధన

అబ్కారీ శాఖలో జరుగుచున్నది

[illegible]

చైనా యుద్ధం

ప్రకృతపరిస్థితులు

హాంకాంగ్: ఏప్రిల్ ౨౧

[illegible]

కాకోరీకేసు ఖైదీల విడుదల

ఢిల్లీ జైలునుండి సలుగురిని విడచిరి

న్యూఢిల్లీ ఏప్రిల్ ౨౧

[illegible]

పాలస్తీనాలో అరబ్బుల దుండగములు

ఏప్రిలు ౨౧

[illegible]

ఫ్రాన్సులో విదేశీయుల కుట్ర అణచుటకు ఏర్పాటులు

పారిస్: ఏప్రిల్ ౨౧

[illegible]

ఆర్చిడ్యూక్ ఆటోగారి ఆస్తి జప్తి

బెర్లిన్: ఏప్రిల్ ౨౧

[illegible]

అబిసీనియా చక్రవర్తి

జాతిసమితి సభకు ప్రతినిధిని పంపును

అబివా: ఏప్రిలు ౨౧

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K Balakrishna Reddy